


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు 9

వరద ముంపు కాలనీలలో

# పర్యటించిన ఎంపి ఈటల

▶▶ వరద ముంపు సమస్య తీవ్రతను వివరించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

▶▶ ఉన్నతాధికారులతో చర్చించి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎంపి ఈటల



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం వేయాలని కోరుతు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. మిగతా 2లో

## కేటీఆర్‌తో కలిసి బస్ భవన్‌కు తలసాని



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ బస్సు చార్జీల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో బస్ భవన్ కార్యక్రమం విజయవంతమైంది. వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ లు బస్ భవన్ కు వెళ్లారు. ముందుగా తన క్యాంప్ కార్యాలయం వద్ద కేటీఆర్ కు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ లు స్వాగతం పలికారు. వెస్ట్ మారేడ్ పల్లి నుండి రెతి ఫైల్ బస్టాండ్ కు చేరుకొని అక్కడ 2 నెంబర్ బస్సులో క్రాస్ రోడ్ వరకు చేరుకున్నారు. అక్కడ పోలీసులు భారీ కేడ్ లు అడ్డుగా పెట్టడంతో కాలినడకన బస్ భవన్ కు చేరుకున్నారు.



## ప్రజాస్వామ్యంలో మూల స్తంభం సమాచార హక్కు చట్టం

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ - ఘనంగా సమాచార హక్కు చట్టం వారోత్సవ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు చట్టం మూల స్తంభమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సమాచార హక్కు చట్టం వల్ల పాలనలో పారదర్శకత జవాబుదారీ తనం వెల్లి విరుస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు తెలంగాణ సమాచార హక్కు చట్టం కమిషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మిగతా 2లో

## స్టామ్ వాటర్ డ్రైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్‌లో సంతోషి మాత దేవాలయం నుండి నాగదేవత దేవాలయం వరకు నూతనంగా చేపట్టిన ఆర్ సీసీ స్టామ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గురువారం స్ధానికులు వినతి మేరకు, ఆయన ఈ పనులను పరశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సంతోషి మాత దేవాలయం నుండి నాగదేవత దేవాలయం వరకు రూ. 85 లక్షల వ్యయంతో చేపడు తున్న స్టామ్ వాటర్ డ్రైన్ ఆర్ సీసీ పైప్‌లైన్ని నిర్మాణ పనుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని, లెవెల్ తేడాలు లేకుండా పనులు కొనసాగా లని జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ ఇంజినీర్ లౌక్య కు సూచించారు. అలాగే, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా దీన్ దయాల్ కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్యం, మట్టి కుప్పల తొలగింపు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, తులసి సురేష్, హేమంత్ రెడ్డి, సర్వేశ్ యాదవ్, బాల కృష్ణ , ఎమ్మార్ శ్రీను, పేపర్ శ్రీను, చందు ,సంపత్ యాదవ్ ,ఉమేష్,శ్రీకాంత్ , వినీత్,. కాలనీవాసులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు కాలనీలలో

# పర్యటించిన ఎంపి ఈటల



**మొదటిపేజీ తరువాయి...** దీంతో గురువారం లచ్చిరెడ్డి కోరిక మేరకు ఎంపి ఈటెల రాజేందర్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వరద ముంపు కాలనీలైన వినూత్న కాలనీ, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్ కాలనీ, పి.వి.ఆర్ కాలనీ తదితర కాలనీలలో కార్పోరేటర్ లచ్చిరెడ్డి, బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీ గుండా వరద నీరు ప్రవేశించిందన్నారు. తద్వారా వినూత్న కాలనీ, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్, పివిఆర్ కాలనీ, పద్మావతీనగర్ కాలనీలు నీట మునుగుతున్నాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేయడం ద్వారా వరదను అరికట్ట వచ్చని వివరించారు. ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముంపుకు గురైన కాలనీలలో పర్యటించి కాలనీల వాసులతో సమస్యను అడిగి తెలుసుకున్నానని, సంబంధిత జలమండలి, జిహెచ్‌ఎమ్‌సి, ఇరిగేషన్, హైడ్రా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం హరిహరపురం కప్రాయి చెరువును పరిశీలించారు. శివారు ప్రాంతంలో పర్యటించి రోడ్లు, డ్రైనేజీ, వ్యవస్థ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్దం చేయాలన సంబంధిత అధికారులకు ఎంపి ఈటెల సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జి.ఎం మహేందర్, ఇంజనీరింగ్ ఇఇ రమేష్, డి.ఈ దామోదర్‌రావు, ఇరిగేషన్ డిఇ శుక్లజ, జలమండలి డిఇ రాజ్‌గోపాల్, ఏ.ఈ సతీష్, ఇంజనీరింగ్ ఏఇ కార్తీక్, జలమండలి మేనేజర్ భవ్య కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బస్తీ బాటతో క్షేత్రస్థాయిలోని డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌గల చిన్న చిన్న లోపాలు గుర్తింపు – సి.ఎం.డి. ముషారఫ్ ఫారూఖీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బస్తీ బాట కార్యక్రమాన్ని తమ అధికార,సిబ్బంది ఎంతో సమర్థవంతంగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో డిస్ట్రిబ్యూషన్ నేట్‌వర్క్‌లోగల చిన్న,చిన్న లోపాలను తెలుసుకోడానికి ఎంతో వీలుకలిగిందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ ఎం.డి. ముషారఫ్ ఫారూఖీ పేర్కొన్నారు. గురువారం తనిఖీల్లో భాగంగా మెహిదీపట్నం డివిజన్‌లో విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులకు ప్రత్యేకంగా తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్,జాన్‌దార్ కాలనీ,సంతోష్‌నగర్,రేతిబౌలి ప్రాంతాల్లో పాదయాత్రచేసి, నేట్‌వర్క్‌ను తనిఖీ చేశారు. ఏక్కడైనా ప్రమాదకరంగా ఉన్న ఎల్.టి. ఓవర్ హెడ్ కండక్టర్ల స్థానంలో ఏయిర్ బంచ్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. లోడ్ గ్రోత్ ఉన్న ప్రాంతాల్లో అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) డా.




నరసింహులు, మెట్రో జోన్ సి.ఈ. ప్రభాకర్, సెంట్రల్ సర్కిల్ సూపరింటె ండింగ్ ఇంజినీర్ ఎస్.ఈ. వెంకన్న, డివిజనల్ ఇంజినీర్ సుధీర్‌కుమార్‌తోపాటు ఏ.డి.ఈ.,ఏ.ఈ.,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి ఈటలకు కౌలె జగన్నాథం శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఎంపి ఈటె రాజేం దర్‌ను అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభా కాంక్షలు తెలి పారు. షామీర్‌పేటలోని ఎంపి నివాసంలో వారినికలిసిన కౌలె జగన్నాదం ఎంపిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు కంజర్ల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సునంద పాల్గొన్నారు.

## చలో బస్ భవన్.. బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేస్తున్నారు. ఇందులో భాగంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును కుకట్ పల్లి పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభు త్వం అన్యాయంగా బస్ ఛార్జీలు పెంచిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఈరోజు బస్ భవన్ వద్ద పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన కార్య క్రమం నిర్వహించడానికి సిద్ధమైన మమ్మల్ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారని, మహిళలకు ఫ్రీ బస్ అని ఆ భారం అంతా పురుషుల మీద పెంచి ప్రజలపై భారం మోపే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం పోరాడే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ ఇన్‌చార్జి కొత్తకపు శివ సేనారెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు దేవరింటి మస్తాన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కమార్, 115 డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, రాజపుత్, మేకల మైకేల్, రేష్మ, మస్తాన్‌రెడ్డి, 116 డివిజన్ సీనియర్ నాయకుడు కిట్టూ, పవన్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరినాయుడు, రవాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : ఏఐసిసి కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారి దయ, దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఏఐసిసి జాతీయ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వెంగళరావు నగర్ కాలనీ నుండి పెద్ద ఎత్తున జనసందోహంతో తరలివెల్లి ఫలక్‌నామా కాళీ మాతా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరము పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గురునాథరావు, కుటుంబరావు, నాళంరాజు, భరత్ కుమార్, మహేష్ కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో మూల స్తంభం

## సమాచార హక్కు చట్టం



**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ పాలన గురించి సమాచారం పొందడం ప్రాథమిక హక్కున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఐదేళ్లకి ఒక్కసారి వేసే ఓటు హక్కు మాత్రమే కాదని పాలనలో పౌరులు కూడా భాగస్వామ్యం ఉన్నప్పుడే అర్థవంతమైన ప్రజాస్వామ్యమని పేర్కొన్నారు . సమాచార హక్కు చట్టం సామాన్యుడిని సైతం ప్రభుత్వ పాలన ను ప్రశ్నించే ధైర్యం ఇచ్చిందన్నారు . ప్రస్తుత కాలంలో సమాచారం విసృతం గా అందుబాటులో ఉందని వాటిలో వాస్తవం తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగ పడుతుందని తెలిపారు. సమచార హక్కు చట్టంను వృత్తిగా కొందరు తీసుకున్నారని వారు బాధ్యతగా మెదగాలని సూచించారు.

మూడు సంవత్సరాలు తరువాత నూతనం గా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ సమర్ధ వంతం గా పని చేయాలని కోరారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ కౌశి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 లో అమలుకు నేపథ్యం వివరించారు సమాచార హక్కు చట్టం వల్ల సామాన్య ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు అర్హత తదితర వివరాలు తెలుసుకునే వీలు ఉంటుందని ఉద్యోగులు వారి వేతన, పదోన్నతి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కొందరు చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ.. స్వార్ధ ప్రయోజనాలకు వాడుకోవడం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాచార హక్కు చట్టం ముఖ్య కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ముప్పై నెలలు నిర్వీర్యంగా ఉన్న కమిషన్ తిరిగి ప్రారంభమై వివిధ జిల్లాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించామని వివరించాడు. పెండింగ్ కేసులు తక్కువగా ఉన్నాయని వచ్చే మెయిల్ మార్చి 2026 సంవత్సరం వరకు పెండింగ్ కేసులను పూర్తి చేస్తామన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ.. ముందుకెళు న్నామన్నారు. ఈ సందర్భంగా అనేక సేవలందించిన ఐఏఎస్ అధికారులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సివి ఆనంద్, సాధారణ పాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మహేష్ దత్తు, అటవీ శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లపై హై కోర్టు తాత్కాలిక స్టే విచారకరం

- రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమిస్థాం
- లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ అత్యున్నత న్యాయ స్థానం హై కోర్టు లో జరిగిన టువ ంటి విచారణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి జివో 9 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం దీనిపై అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు స్టే విధించడం విచారకరమైన విషయమని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి అన్నారు. బిసిల నోటి కాడికి వచ్చిన ఆహారాన్ని లాక్కున్నట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికి ఇచ్చింది తాత్కాలిక స్టే మాత్రమే అని పూర్తి విచారణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు బిసిలు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తారని తెలియజేశారు. హై కోర్టు స్టే విధించడం పైన బిసిలు ఏమాత్రం అధైర్య పడవద్దని ప్రతి ఒక్క బిసి సోదరుడు దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొని హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కోర్టు సూచించిన గడువు లోపల ప్రభుత్వం బిసిల పూర్తి సమాచారాన్ని కోర్టుకు అందజేసి ప్రభుత్వ జివో అమలయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా నర్రి స్వామి డిమాండ్ చేశారు.

## ఆర్‌సీసీ పైప్ లైన్ నిర్మాణంతో వరద ముంపు సమస్యకు చెక్ : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆర్ సీసీ పైపులైన్ నిర్మాణం పూర్తయితే ఇక వివిధ కాలనీలలో ప్రతి యేటా ఉత్పన్నమవుతున్న వరద నీటి ముంపు సమస్యకు చెక్ పడిన ట్టేనని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. గురువారం ఆమె మౌలాలి డివిజన్ పరిధి లోని సాయిస్వప్న హాస్పిటల్ నుండి జెబిఆర్ స్కూల్ రోడ్డు వరకు సుమారు రూ 24 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టను న్న ఆర్ సీసీ పైపులైను పనులకు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడు తూ ప్రతి సంవత్సరం చిన్నపాటి వర్షానికే పలు కాలనీలలో వరదనీరు చేరి ప్రజలు తీవ ఇబ్బందులు పడుతుండే వారన్నారు. తాను కార్పొరేటర్ గా గెలిచిన తరవాత ఈ సమస్య లను గుర్తించిన తాను ఈ సమస్యను జీహెచ్ ఎంసీ మేయర్, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళానని చెప్పారు. దీంతో వారు స్పందించి జీహెచ్ ఎంసీ నుంచి రూ 24 లక్షల నిధులను కేటాయించడంతో ఎట్టకేలకు నేడు ఆర్ సీసీ పైప్ లైన్ పనులకు తన చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. సాయి స్వప్న హాస్పిటల్ నుంచి జెబిఆర్ స్కూల్ వరకూ ఆర్ సీసీ పైపులైన్ నిర్మాణం చేస్తున్న ట్లు ఆమె తెలిపారు. తన ప్రత్యేక చొరవ కృషితో తన హయంలో నేడు ఈ సమస్య పరిష్కారం అవుతుండంటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ కాలనీలో ధీర్ఘకాలికంగా నెలకొన్న వరద నీటి ముంపు సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కు ఈ సందర్భంగా స్ధానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీజేపీ సీనియర్ నాయకులుగున్నాల చంద్రశేఖర్ యాదవ్,వాసుదేవరావు, మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత,మల్లికార్జున పాల్గొన్నారు.

## వైజ్ దేశంలో మొట్టమొదటి మిడ్-మార్కెట్ రేట్ ట్రావెల్ కార్డ్ ప్రకటించింది




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా డబ్బును సులభంగా నిర్వహించే గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ వైజ్ భారతదేశంలో మొట్టమొదటి మిడ్-మార్కెట్ రేట్ ట్రావెల్ కార్డ్ను ప్రకటించింది. ఈ కార్డు 100 శాతం డిజిటల్ విధానంలో లభ్యమవుతూ, 40 కరెన్సీలకు పైగా సపోర్ట్ చేస్తుంది. అలాగే, వైజ్ ఇటీవలే హైదరాబాద్‌లో తన ఫుల్-స్కేల్ హబ్‌ను ప్రారంభించి 200 మందికి పైగా ఉద్యోగులను నియమించింది. భారతీయ ప్రయాణికులు ప్రతి సంవత్సరం విదేశీ ప్రయాణాలకు సుమారు 17 బిలియన్ అమెరికన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారని భారత రిజర్వ్ బ్యాంక్ డేటా వెల్లడిస్తోంది. అయితే, సంప్రదాయ బ్యాంక్ కార్డులు మరియు ఫారెక్స్ కార్డుల వలన దాగి ఉన్న ఛార్జీలు, అధిక మారకపు రేట్లు వల్ల వేల రూపాయలు నష్టపోతున్నారని వైజ్ పేర్కొంది. ఉదాహరణకు, లండన్‌లో చదువుకుంటున్న కూతురిని చూడటానికి వెళ్తున్న కుటుంబం సంప్రదాయ కార్డులు వాడితే 5 లక్షల ప్రయాణంపై 17,500 కంటే ఎక్కువ ఫీజులు చెల్లించాల్సి వస్తుంది. వైజ్ కార్డ్ ఈ సమస్యను పరిష్కరించి, గూగుల్‌లో కనిపించే మిడ్-మార్కెట్ ఎక్స్ఛేంజ్ రేట్తో పాటు చిన్న, పారదర్శక కన్వర్షన్ ఫీ మాత్రమే వసూలు చేస్తుంది. భారతీయులు ఎక్కువగా వెళ్లే యుఎఇ, థాయిలాండ్, సింగపూర్, యూఎస్ఏ, యూకే వంటి దేశాల కరెన్సీలతో పాటు మరెన్నో కరెన్సీలు అందుబాటులో ఉన్నాయి. వైజ్ యాప్ ద్వారా కరెన్సీని వెంటనే మార్చుకోవచ్చు. డిజిలాకర్ మరియు వీడియో కేవైసి సదుపాయాలతో ఖాతా తెరవడం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. పాన్ కార్డ్, చిరునామా రుజువు, పాస్‌పోర్ట్, వీసా వంటి పత్రాలను డిజిటల్‌గా ధృవీకరించవచ్చు. స్మార్ట్ కన్వర్షన్ ఫీచర్ ద్వారా మీ వద్ద ఆ దేశ కరెన్సీ లేకున్నా, ఉత్తమ రేట్‌తో లావాదేవీ స్వయంగా జరుగుతుంది. టోక్యోలో హోటల్ బుక్ చేయాలన్నా, దుబాయ్‌లో షాపింగ్ చేయాలన్నా వైజ్ కార్డ్ మీ తరఫున అది నిర్వహిస్తుంది. డబ్బు లోడ్ చేయడం, కరెన్సీ మార్పు, కార్డ్‌ను ఫ్రీజ్ / అన్‌ఫ్రీజ్ చేయడం, రియల్ టైమ్ ట్రాన్సాక్షన్ ట్రాకింగ్ వంటి అన్ని ఫీచర్లు యాప్‌లో లభిస్తాయి. వైజ్ దక్షిణాసియా విస్తరణ లీడ్ టనియా భారద్వాజ్ మాట్లాడుతూ "భారతదేశం వేగంగా ఎదుగుతున్న ట్రావెల్ మార్కెట్. కానీ మనం విదేశాల్లో ఉపయోగించే కార్డులు, నేటి తెలివైన భారతీయ ప్రయాణికుల అవసరాలకు సరిపోవడం లేదు. విదేశాల్లో చెల్లింపులు కూడా భారతదేశంలో ఉన్నంత సులభంగా ఉండాలని మేము కోరుకున్నాం. అందుకే ఈ వైజ్ కార్డ్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశాం. దాగిన ఛార్జీలు లేవు, ఆశ్చర్యాలు లేవు కేవలం పారదర్శకత మాత్రమే," అని అన్నారు. ప్రస్తుతం వైజ్ ట్రావెల్ కార్డ్ వెయిట్‌లిస్ట్ అందుబాటులో ఉంది. అందులో చేరిన కస్టమర్లు కార్డు ప్రారంభమైన వెంటనే ప్రాధాన్యతా యాక్సెస్ పొందనున్నారు.

# కాబోయే వైద్యులను కాపాడుకుందాం!

**-వైద్య విద్యార్థుల్లోనూ ఒత్తిడి, కుంగుబాటు - తల్లిదండ్రులు వారితో ప్రేమగా మాట్లాడాలి, స్నేహితులదీ ఇందులో కీలకపాత్ర వెల్లడించిన మానసిక వైద్య నిపుణులు -ప్రపంచ మానసిక ఆరోగ్యదినం సందర్భంగా కామినేని ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమం**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వైద్య విద్యార్థుల్లో చాలామందికి ఒత్తిడి, కుంగుబాటు లాంటి మానసిక సమస్యలు ఉంటున్నాయని.. అయితే వాటిని అధిగమించడం ద్వారా కెరీర్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని పలువురు సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, స్నేహితులే వారికి ఈ విషయంలో బాగా తోడు ఉంటారని.. ఆ విధంగా మనమంతా కాబోయే వైద్యులను కాపాడుకోవాలని మానసిక వైద్య నిపుణులు చెప్పారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో ఆస్పత్రి సీఓఓ డాక్టర్ గాయత్రి కామినేని ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో వైద్య విద్యార్థులు ఎక్కువగా ఎదుర్కొంటున్న మానసిక సమస్యలు, వాటిని అధిగమించడానికి ఉన్న పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వంద మంది వైద్య విద్యార్థులు, వాళ్ల తల్లిదండ్రులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రి కామినేని మాట్లాడుతూ, "డాక్టర్ అనగానే సమాజంలో ఒక మంచి గుర్తింపు, గౌరవం ఉంటాయి. అదే సమయంలో మంచి డాక్టర్ అనిపించుకోవాలనే ఒత్తిడి వైద్యుల మీద చాలా ఉంటుంది. చాలామంది వాళ్లకేముంది, డాక్టర్లే కదా.. ఏ సమస్య వచ్చినా వాళ్లకే తెలిసిపోతుందని అనుకుంటారు. కానీ అది తప్పు. ఎలాంటివారికైనా తాము ఎదుర్కొనే మానసిక సమస్యల గురించి తెలిసే అవకాశం ఉండదు. ఇలాంటి వాటిని పక్కవారే కొంతవరకు గుర్తించగలరు. కాబోయే వైద్యుల్లో కూడా ఇలాంటి సమస్యలు ఉండడం సహజం కాబట్టి, వాటిని తోటివారు గుర్తించి వారికి సహాయపడాలి. దాన్నుంచి వారిని బయటకు తీసురావాలి.



**LOSS OF BOND PAPER**

I, G. DEEPIKA W/o. K. SHYAM SUNDER, (Stamp Vendor) R/o. H.No.13-3- 1103/183, Shiv Shakti Nagar, Joshiwada, Near K.G.N. Hotel, Jiyaguda, Hyderabad,

on 08th October 2025 at about 8:00 P.M., I was travelling from Puranapool to my home in Jiyaguda on my two wheeler and when I reached my home, I found out that Rs.100/- Non Judicial Stamp Papers Nos.BK-496065 to BK-496073 (total 9 papers), which was kept in a hand cover is missing.I search all the places from Puranapool to Jiyaguda, but could not found the said Stamp Papers. If found please contact No. 9948562790 K.Shyam sunder and G. Deepika-7780396220

**IN THE COURT OF THE HONBLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**

SOP.No. 103 of 2025

Between :

Renu Sarda and anothers ....Petitioners

AND

1. Canara Bank
2. All Concerned ...Respondents

To,

All Concerned

This is to bring to the notice of members of general public that the above named petitioners have filed the above SOP No 103 of 2025 on the file of Honorable 1 Senior Civil Judge City Civil Court at Hyderabad for grant of Succession Certificate in respect of during the lifetime late Ramakanth Sarda had a Saving Account vide no.0844101010347 and the closing balance Rs. 77,883.88/- as on date. This Saving Account as open in the Respondent no 1, i.e., Canara Bank. The said Op stand posted to 04/11/2025. If any member of General Public has any objection for the same, they are hereby called upon to appear before the court of Honble ISenior Civil Judge City Civil Court at Hyderabad on 04/11/2025 at 10:30 A.M failing which the court shall proceed with the next step in the matter.

//ISSUED UNDER ORDER OF THE COURT//

Date:10/10/2025

Sd/ **SIDHARTH S CHOWDHRY**

Advocate

Off at 3-6-540, First Floor, Street no. 7, Himayat Nagar, Hyderabad, 500 029.T.G.

**TENDER NOTICE**

**PRIME LAND FOR LEASE AT Dr.M.PRABHAKARA REDDY CHITRAPURI COLONY**

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED Regd.No.TBC-608, invites "EXPRESSION OF INTEREST" for prime land lease, for construction, establishment and maintenance of Health &Commercial Complex building on BUILD, OPERATE, TRANSFER (BOT) on lease basis at Dr.M.Prabahakara Reddy Chiitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderbad - 500 104 in around 1600Sq.Yards plot area, in Chitrapuri Premises.

Interested parties can obtain "application form set" from the Housing Society office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft (non-refundable) for Rs.10,000/- towards each application in favour of "TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED" payable at Hyderabad. Sale of application from 10-10-2025 to 16-10-2025 on all working days from 10.30 AM to 5.00 PM. Last date for submission of application is up to 23-10-2025 3.00 PM. Opening of application Bids on 23-10-2025 4.00 PM.

Sd/- **(P.Satyanarayna Dora),** Secretrary, Date: 09-10-2025

Contact Cell.No. 9381970297

Email: Chitrapuricolony@gmail.com

**TENDER NOTICE**

CHITRAPURI CULTURAL CENTRE, Regd.No.642/2022, invites"EXPRESSION OF INTEREST" for construction of Chitrapuri Cultural Centre, with 3 Basements for parking and with G+3 upper building at Dr.M.Prabahakara Reddy Chiitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderbad - 500 104 in around 0.7 Acres plot area in Chitrapuri premises.

Interested parties can obtain "application form set" from the Chitrapuri Cultural Centre office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft (non- refundable) for Rs.10,000/- (Ten thousand only) for each application in favour of "CHITRAPURI CULTURAL CENTRE " payable at Hyderabad.

Sale of application from 10-10-2025 to 16-10-2025 on all working days from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 23-10-2025 3.00 PM.

Opening of application Bids on 23-10-2025 4.00 PM.

Sd/- **(P.Satyanarayna Dora),** Secretrary, Date: 09-10-2025

Contact Cell.No. 9381970297

Email: Chitrapuricolony@gmail.com

## సింపతి మీద ఓట్లు రావు - నమ్మకాన్ని వమ్ము చేయకుండా జూబ్లీహిల్స్‌లో విజయ ఢంకా మోగిస్తాం

**- జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేడెక్కుతున్న తరుణంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన ధైర్యమైన వ్యాఖ్యలతో ప్రచార వేడి పెంచారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల వద్దకు వెళ్లి, గత పదేళ్లలో ఈ నియోజకవర్గానికి ఏం చేసిందో చెప్పాలని సవాలు విసిరారు. సింపతి మీద ఓట్లు పడవు. ప్రజల మద్దతు అభివృద్ధి పనులపై ఆధారపడాలి, అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని నవీన్ యాదవ్ తెలిపారు. "జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయ డంకా మోగించటమే నా లక్ష్యం. పార్టీపై, నా మీద ప్రజలకు ఉన్న విశ్వాసం మాకు గెలుపు తేగలదు," అని ఆయన అన్నారు. తన తండ్రి, వల్లాల శ్రీశైలం యాదవ్ ఈ నియోజకవర్గంలో ఏర్పరచుకున్న సత్సంబంధాలు ఇప్పటికీ ప్రజల మనసులో ఉన్నాయని గుర్తు చేశారు. "మా కుటుంబం ప్రజాసేవకు అంకితమై ఉంది. ఆ సేవా గుణం వల్లే ప్రజల దీవెనలు మనతో ఉంటాయి," అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారు. కొత్త తరం నాయకత్వం అవసరమని తెలుసుకున్నారు. ఆ ఆశయాలను నెరవేర్చే వ్యక్తిగా నేను పనిచేస్తా అన్నారు.



## వరద ముంపు సమస్యలపై ప్రత్యేక దృష్టి


**- త్వరలో జేకే కాలనీలో రూ 80 లక్షలతో ఆర్‌సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభం -కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వరద ముంపు సమస్యల పరిష్కారంపై తాను ప్రత్యేక దృష్టి సారించానని, ఇందులో భాగంగానే వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీలో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నానని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె, జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ డీఈ లౌక్య, ఏఈ నవీన్ లతో కలిసి జేకే కాలనీలో పర్యటిం చారు. ఈ పనులు ప్రారంభానికి ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా కార్పొరేటర్ స్థానికులను కలిసి మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ కాలనీలో వరద ముంపు సమస్య తీవ్రంగా ఉందన్నా రు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో చిన్న జల్లు కురిస్తే ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు కాలనీలో ఇళ్ళ ముందు చేరడం తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవా రని తెలిపారు. ఈ సమస్య శాశ్వత పరిష్కా రానికి ఆర్ సీసీ పైప్ లైన్ వేయిస్తున్నానని ఆమె చెప్పారు. త్వరలోనే ఈ పనులు ప్రారం భం కాబోతున్నాయని, స్థానికులను కలిసి, వారికి ఏమైనా అభ్యంతరాలున్నాయేమో నని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. వారందరి ఆమోదంతో ఈ కాలనీలో ఆర్ సీసీ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయ ని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ పర్యటనలో వర్క్ సూపర్ వైజర్ లు సాగర్, వెంకటేష్, బీజేపీ నాయకులు సాయి సురేష్, జగదీష్ చారి, శివగౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలందరికీ చేయూతనందిస్తాం





హయత్ నగర్, మేజర్ న్యూస్: టైలరింగ్ నేర్చుకొని దానిని వృత్తిగా మార్చుకునే మహిళలకు చేయూతనందిస్తామని బీఆర్ఎస్ మనసురాబాద్ డివిజన్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో పీపుల్ సర్వీసెస్ చారిటబుల్ సంస్థ నిర్వహిస్తున్న సారిక పిలుపుమేరకు టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పేద మహిళల కోసం ఉచితంగా టైలరింగ్ శిక్షణ నిర్వహిస్తున్న సారికను అభినందించారు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున టైలరింగ్ శిక్షణ ఇచ్చే ట్రైనర్ కు అయ్యే ఖర్చులు, శిక్షణ నేర్చుకుని వృత్తిగా మార్చుకునే వారికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. మహిళల ఉపాధి, అభ్యున్నతికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కేకేఎల్ గౌడ్, కదారి వెంకటేష్, నాగేంద్ర చారి, దేవేందర్, కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఛలో బస్ భవన్ హాస్యాస్పదం

**-పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ**



అమీర్ పేట,మేజర్ న్యూస్:బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ఆర్టీసీ కార్మికులపై ఉక్కుపాదం మోపి ఇప్పుడు ఛలో బస్ భవన్ నిర్వహించడం హాస్యాస్పదమని తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ విమర్శించారు.ఈ విషయమై గురువారం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ విషయంలో బిఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కేసీఆర్ సీఎంగా చేసినప్పుడు ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలని మాట్లాడిన విషయాలను గుర్తు చేశారు.బిఆర్ఎస్ హయాంలోనే చార్జీలు అమాంతం పెరిగాయన్నారు.2016 జూన్ 27న ఆర్టీసీ ఛార్జీలను 8.78 శాతం, 2019లో సమ్మె ముగిసిన రోజే ఆర్టీసీ ఛార్జీలను 26.26 శాతం పెంచారని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం దక్కిందన్నారు.మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ లాభాల బాట పడుతోందన్నారు.కార్మికులు కూడా సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు.ఇప్పటికే కాలుష్య నియంత్రణలో బాగంగా ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెంచడం జరిగిందన్నారు.ఇటువంటి సమయంలో ఆర్టీసీని బద్నాం చేయడానికి బిఆర్ఎస్ ప్రయత్నించడం సరికాదని హితవు పలికారు.

## ట్రాఫిక్ ఇబ్బందుల్లో వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రెడ్ ట్యాంక్ రహదారి

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల వాసులు – వాహనదారులు
- రోడ్డుపైనే రత్నదీప్ బిల్డింగ్ వినియోగదారుల వాహనాల పార్కింగ్
- బిల్డింగ్ ముందు, వెనుక వాహనాల పార్కింగ్‌తో కాలనీల వాసుల ఇక్కట్లు
- అధికారులు పట్టించుకొని సమస్య పరిష్కర్కించాలంటున్న కాలనీల వాసులు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరోజు రోజుకు పెరుగుతున్న వాహనాలు, ప్రయాణీకుల రద్దీతో వనస్థలి రహదారులు ట్రాఫిక్ మయంగా మారాయి. ముఖ్యంగా వనస్థలిపురం డబుల్ రోడ్డు లో ఉదయం , సాయంత్రం అయితే చాలు బండి కదలని పరిస్థితి ఉంది. వనస్థలిపురం పనామా చౌరస్తా నుంచి రెడ్ ట్యాంక్ వరకు రహదారికి ఇరు వైపులా ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థలకు పార్కింగ్ సౌకర్యాలు లేక పోవడం, ఉన్నా కూడా వాటిని వ్యాపారాలకు ఉపయోగించుకోవడం మూలంగా వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలపడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా వనస్థలిపురం గణేష్ టెంపుల్ చౌరస్తా నుంచి రెడ్ ట్యాంక్ వరకు ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల నిర్వాహకులు తమ భవనాల సెల్లార్లలో వ్యాపారాలు నిర్వహించడం మూలంగా రోడ్లుపైనే వినియోగదారుల వాహనాలు నిలుపడంతో తీవ్ర ఇక్కట్లు ఎదురౌతున్నాయి. ముఖ్యంగా రత్నదీప్ బిల్డింగ్ నాలుగు అంతస్తుల్లో మొత్తం వ్యాపార సముదాయాలు ఉండడంతో బిల్డింగ్ ముందు వెనుక వాహనాల పార్కింగ్ మూలంగా కాలనీల వాసులు ఇక్కట్లు పడుతున్నారు. ముందు వైపు ప్రధాన రహదారిలోనే రత్నదీప్ వినియోగదారులు కార్లు, బైక్‌లు పార్కింగ్ చేయడం, వెనుక వైపు అదే బిల్డింగ్‌లోని జిమ్, స్విగ్గి వారి వాహనాల పార్కింగ్‌తో నివాసితులు ఇక్కట్లు పడుతున్నారు. బిల్డింగ్‌లోని జిమ్‌కు, స్విగ్గి సంస్థ కోసం వచ్చే మార్కెటింగ్ బాయ్స్ తమ ఇండ్ల ముందు వాహనాలను నిలుపుతున్నారని అదేమంటే కొద్ది సేపేగా అంటు దబాయిస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు.




దీంతో పాటు రత్నదీప్ బిల్డింగ్ ముందు ఉన్న కొద్ది పాటి స్థలాన్ని కూడా బిల్డింగ్ యజమాని ఒక డబ్బా వేసి జ్యూస్‌సెంటర్‌కు అద్దెకు ఇవ్వడం శోచనీయం. అసలే పార్కింగ్ లేదు ఉన్న స్థలాన్ని కూడా అద్దెకు ఇవ్వడం ఏంటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జిహెచ్‌ఎమ్‌సి, ట్రాఫిక్ అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలను నివారించాలని, రహదారులపై వాహనాల పార్కింగ్‌లపై దృష్టి సారించాలని, అదే విధంగా రత్నదీప్ బిల్డింగ్‌పై అనుమతి లేకుండా నడుస్తున్న జిమ్‌పై చర్యలు తీసుకోవాలని కాలనీల వాసులు కోరుతున్నారు.

## కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ హౌస్ అరెస్ట్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్ ఛార్జీలు పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించనున్న "ఛలో బస్ భవన్" కార్యక్రమం నేపథ్యంలో, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్‌ను పోలీసులు గురువారం ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలపై భారంగా మారిన బస్ ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి. ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇది అన్యాయం" అని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేయాలన్న ఉద్దేశంతో బయటకు రావడాన్ని పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్‌తో పాటు రాజేష్, పాక సాయి తదితరులు కూడా ఈ పోలీసులు హౌస్ అరెస్టు చేసారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఓ ఉదాహరణగా మారింది : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**▶▶ చలో బస్‌భవన్ నిరసన కార్యక్రమం ▶▶ పోలీసుల ముందస్తు హౌస్ అరెస్ట్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆర్టీసీ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిర్వహించబోయిన చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని పోలీసులు నిరోధించడం ప్రజాస్వామ్యానికి భారీ అడ్డుకట్ట అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఐక్య ప్రయత్నంలో భాగంగా నిర్వహించబోయిన "చలో బస్ భవన్" కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు ని పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అవసరమైనపుడు రాజ్యాంగబద్ధమైన మార్పుల కోసం శాంతియుతంగా తమ హక్కులను వినిపించే హక్కు కలిగి ఉన్నారని, దానిపై నిషేధాలు వేయడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఓ ఉదాహరణగా మారిందని, ప్రజలు ఇప్పటికే ఈ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# రతన్ టాటా పేరు ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచే ఉంటుంది

**మొదటి వర్ధంతి సదస్సు సందర్భంగా వక్తల అభిప్రాయం**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని, దేశ క్షేమము, ప్రజలకే తన మొదటి ప్రాధాన్యత అన్న మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. రతన్ టాటా ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం మెహిదీపట్నం లోని సెంటెన్స్ మహిళా (అటోనమస్ ) ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విలువలు మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దర్శినికుడు అని,దేశాభివృద్ధి ప్రజా శ్రేయస్సు ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన రతన్ నావల్ టాటా చిరస్మయమని అన్నారు. రతన్ టాటా ఉప్పు నుండి మొదలుకొని విమాన యానం రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలని ఉదాహరణలతో వివరించారు.ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ. పాట్రిక్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ.. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయిందని ప్రతి తరానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. లాభా పేక్ష లేకుండా ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ విప్లవం సృష్టించిన పారిశ్రామికవేత్త రతన్ టాటా అని దేశం కోసం ప్రజల కోసం పనిచేసిన పారిశ్రామిక దిగ్గజ అని అన్నారు. సెంటెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఏ విజయ రాణి ప్రసంగిస్తూ భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త ,నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం రతన్ టాటా అని అన్నారు. శ్రీ దుర్గా సెక్యూరిటీ మరియు మ్యాన్ పవర్ కన్సల్టెంట్ రాష్ట్ర సమన్వయకర్త పవలేయ్ బాలకిషన్ మాట్లాడుతూ.. రతన్



టాటా కేవలం వ్యాపార చిహ్నం మాత్రమే కాదని దయ, ప్రేమ,కరుణ,స్నేహశీలత మరియు సమగ్రతకు చిహ్నం అని అన్నారు. సెంటెన్స్ మహిళా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధినేత హెచ్ ఓ డి శ్రీమతి మహిత దావల స్వాగతం ఉపన్యాసం చేస్తూ రతన్ టాటా పారిశ్రామికంగా తాను ఎదుగుతూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. ఈ సందర్భంగా అమెరికా దేశ పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ రతన్ టాటా చూపిన బాటను నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని పారిశ్రామిక రంగంలో దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కళాశాల పాఠశాల స్థాయిలో రతన్ టాటా జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు జ్ఞాపకతో బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా టిసిసి చీఫ్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఆక్తేర్ షరీఫ్, డాక్టర్. శ్రీకల, కుమారి జయనబ్ ఫాతిమా,షేక్ సానియా, కోఆర్డినేటర్లు జి వేణుగోపాల్, బిచ్చు కారి సూర్య, కుమారి జయనబ్ ఫాతిమా, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించి, ప్రారంభ దశలోనే గుర్తించే లక్ష్యంతో మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్, హైటెక్ సిటీ, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కూపన్లను ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. ఎల్. జయంతి రెడ్డి ,గైనకాలజిస్టు ఓజిఎచ్ఎస్ అధ్యక్షురాలు డా. సబిత గోడసు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మహిళల ఆరోగ్య సంరక్షణలో మెడికవర్ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ ముందంజలో ఉందని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా చికిత్స విజయవంతంగా జరుగుతుందని, ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. ఉచిత స్క్రీనింగ్ కూపన్ల ఈ కార్యక్రమం మహిళల ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కూపన్లు అక్టోబర్ 31 వరకు మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్, హైటెక్ సిటీలో అందుబాటులో ఉంటాయి. మహిళలు తమ ఆరోగ్య పరీక్షలను ప్రాధాన్యతగా తీసుకోవాలని వైద్యులు సూచించారు. స్క్రీనింగ్‌లో భాగంగా క్యాన్సర్ నిపుణుల కన్సల్టేషన్, మామోగ్రామ్ (బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్), పాప్ స్మియర్ (సర్వికల్ క్యాన్సర్ పరీక్ష) కంప్లీట్ బ్లడ్ పిక్చర్ వంటి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉంటాయి.

## రామానుజన్ శ్రీధర్ స్వామికి డాక్టరేట్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి ఆధ్వర్యంలో వ్యాకరణ "ప్రౌడనోరమాయ కృతవ్యాఖ్యాయ సమీక్షాత్మక మధ్యాయనమ్ ప్రౌడమామెరన్ పై జగన్మాతాయ వ్యాఖ్యాన విభాగంలో రామానుజం శ్రీధర్ స్వామి డాక్టరేట్ సాధించారు.న్యూబోయిన్ పల్లి సికింద్రాబాద్ కి చెందిన రామానుజం శ్రీధరస్వామి పిహెచ్.డి. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న 'శ్రీ వేంకటేశ్వర "వేదాంత వర్ధిని సంస్కృత కళాశాలలో డిగ్రీ వరకు చదువుకొని అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ సంస్కృతం, తెలుగు పట్టు సాధించడమే కాకుండా నేడు పి.హెచ్.డి సాధించారు. రామానుజం శ్రీధర స్వామి డాక్టరేట్ సాధిచడంపై సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు డా. బానోత్ సురేందర్ నాయక్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## నిరసన..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని కోరుతూ బీ ఆర్ ఎస్ చేపట్టినచలో బస్ భవన్ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమెల్యే ముఠా గోపాల్ బీఆర్ఎస్ యువనేత ముఠా జయ సింహ తోపాటు బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆర్టీసీ ఎండీని కలిసిన కేటీఆర్ బృందం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బస్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ సిటీ బస్సులో పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ 'చలో బస్ భవన్' కార్యక్రమాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. తీవ్ర నిర్బంధాల నడుమ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, పార్టీ నేతలు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి బస్ భవన్ చేరుకున్నారు. ఆర్టీసీ ఎండీని కలిసిన కేటీఆర్ బృందం.. బస్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.అనంతరం టీజీఎస్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కేటీఆర్, హరీశ్, సబిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు భేటీ అయ్యారు. గ్రేటర్ పరిధిలో పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ తరఫున లేఖ అందజేశారు. ప్రభుత్వ బకాయిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం రూ.1353 కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆర్టీసీ ఎండీ బీఆర్ఎస్ నేతలకు తెలిపారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది : బొట్టు విష్ణు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన కొనసాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్టు విష్ణు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమం లో భాగంగా బొట్టు విష్ణు కూకట్ పల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ టికెట్ల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న, పోరాడుతున్న ప్రతీ సారి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలు, అరెస్టులు చేయడం ఇదేనా ప్రజా స్వామ్యం అని రాహుల్ గాంధీ ని ప్రశ్నించారు? రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అంటున్నారు ఇది ముమ్మాటికి పోలీసుల తోని రాజ్యం నడిపిస్తున్న రేవంత్ రెడ్డి కి రాబోయే రోజులు ప్రజలు తగిన గుణపాఠంచెప్తారని మండిపడ్డారు.

## గీతం విద్యార్థుల దుస్తుల వితరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:దుస్తులను విరాళంగా ఇవ్వడం ద్వారా ఈ దీపావళిని అర్థవంతంగా మారుద్దామని హైదరాబాదు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఇచ్చిన పిలుపుమేరకు పలువురు విద్యార్థుల తమ వితరణ శీలతను చాటారు. వస్త్రనోవా, చరైవేతి విద్యార్థి క్లబ్ ల సహకారంతో, ఈ కార్యక్రమాన్ని అక్టోబరు 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించారు. తమ దుస్తులను చొక్కాలు, జాకెట్లు, వస్త్రాలను విద్యార్థులు తీసుకొచ్చి నిర్వాహకులకు అందజేశారు.

ఇలా సేకరించిన దుస్తులను హైదరాబాదులోని హైదర్షాకోట్లలో ఉన్న గూంజ్ అనే స్వచ్ఛంద సంస్థకు గీతం విద్యార్థులు అందజేయనున్నారు. ఇది ఒకరకంగా వనరుల పునర్వినియోగం ద్వారా నిరుపేద వర్గాలకు మద్దతు ఇచ్చేందుకు తోడ్పడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. చరైవేతి అధ్యక్షురాలు తనీషా, ఉపాధ్యక్షుడు విశాల్ భరద్వాజ్, ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు, తమ తోటి విద్యార్థులను సహకరించేలా ప్రేరేపించడంలో చురుకైన పాత్ర పోషించారు.

# చేగువీర ఫ్యాషన్ ఐకాన్ కాదు పోరాడే వాళ్ళ చేతిలో పదునైన ఆయుధం





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి,మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నెస్టో చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. చేగువేరా 58వ వర్ధంతిని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణ రెడ్డి భవన్ లో చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ,

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా 58వ వర్ధంతి

నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం- ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని వారు అన్నారు.చేగువేరా అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడని వారు అన్నారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని-మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలి అన్న చేగువేరా మాటలు నేటి ప్రపంచానికి పోరాట పటిమను చూపుతుందని వారు ఉద్ఘాటించారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని... మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలన్నారు. చేగువేరా తాను జీవితాంతం ఏ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ ఐకాన్ గా మార్చేసి,ఆయన పేరు మీద నేటికీ వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కాంపల్లి కళ్యాణ్,అరుణ్, సుశాంత్, ప్రతిమ, రమ్య, శాంతి, ఫాతిమా, ప్రదీప్,నదీమ్, ప్రభాకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ కార్మికులకు అండగా ఉంటా : నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుండి టికెట్ లభించిన సందర్భంగా నవీన్ యాదవ్ ని సినీ కార్మికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, కార్యదర్శి అమ్మి రాజు తో పాటు జనరల్ కౌన్సిల్ సభ్యులు, ఫిల్మ్ ఇండస్ట్రీ నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేశారు. సినీ కార్మికులకు అండగా ఉంటామని, డైలీ వేజెస్ కోసం కోసం నిర్మాతలతో మాట్లాడుతానని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ని అభినందించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, యువ కార్యకర్తలు..సినీ పరిశ్రమ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, అభిమానులు.. భారీగా తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మద్దతుతో ప్రజానాయకుడిగా ఎదుగుతున్న నవీన్ యాదవ్ గారికి ఇది మరొక విజయపథం ఆరంభమని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రారంభమైన మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువారం 09 తేదీ నుంచి 11వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవం గా నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షములు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. అమ్మ వారి ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆర్డీవో, కలెక్టర్, తహసీల్దార్, పోలీసు ఉన్నత అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా రాయదుర్గం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యార్వి షరీఫ్ ముబారక్ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి లో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముబారక్ లో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వారిని ఘనంగా సత్కరించారు.అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ..మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని, అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని, ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవం ను భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలనికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్ లను కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ, అలాగే దూల్లపల్లి ఎన్ టి ఆర్ విగ్రహం నుండి ఇండస్ట్రియల్ ఏరియా వరకు సరైన రోడ్డు మార్గం లేక గుంతలు ఉండటం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దూలపల్లి ప్రజలకు బిటి రోడ్డు మంజూరు చేయాలనీ కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి తక్షణ మంజూరుకు సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు.. ప్రజా వంచన : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నడిచేది ప్రజా పాలన కాదని ప్రజా వంచన అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమంలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం నుంచి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బయల్దేరి వెళ్తుండగా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ తీరుపై, నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వ చర్యలపై మీడియా ముఖంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వంద రోజుల్లో అరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 700 రోజులైనా ఎటువంటి హామీలను నెరవేర్చలేకపోయిందన్నారు. ఇది ప్రజా పాలన కాదు... ప్రజా కంటక పాలన ప్రజలను ధోకా చేసే పాలన అని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్బంధాలతో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అడ్డుకోవచ్చు గానీ... ప్రజల్లోని ఆవేశాన్ని, కోపాన్ని ఆపలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూనే, మరో పక్క బస్సు చార్జీలను పెంచడం చూస్తుంటే ఒక చేత్తో ఇస్తూనే మరో లాక్కుంటున్నారని అన్నారు. అసలు మిమ్మల్ని ఫ్రీ బస్ పెట్టమన్నది ఎవరు, బస్సు చార్జీలను పెంచమన్నది ఎవరు, బస్సు ఛార్జీల పెంపుపై సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసమర్థ, అరాచక పాలన కొనసాగుతోందని. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందన్నారు. దేశంలోనే ఘోరంగా విఫలమైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది కేవలం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.



## హైకోర్టు స్టేకు కారణం ప్రభుత్వ వైఫల్యం డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు స్టే ఇవ్వడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేనని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తీవ్ర విమర్శలు చేశారు.గురువారం రోజు రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "42 శాతం బీసీ రిజర్వేషన్లు నిలబెట్టడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్వాకం కారణంగానే హైకోర్టు నిలుపుదల ఆదేశాలు జారీ అయ్యాయి" అని అన్నారు.హైకోర్టులో ప్రభుత్వం తరఫున వాదనలు సమగ్రంగా వినిపించలేకపోయిందని, న్యాయమూర్తుల ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోయారని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వక తప్పిదాలతో బీసీల హక్కులను ప్రమాదంలోకి నెట్టిందని ఆరోపిస్తూ, "ఇకనైనా ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో బలమైన వాదనకు సిద్ధం కావాలి. బీసీలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టాలి" అని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, సుప్రీంకోర్టు దశలో సమర్థవంతంగా వాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# 10 లీటర్ల నాటుసారా స్వాధీనం....- ఇద్దరు అరెస్ట్



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలోని నానక్ రామ్ గూడలో నాటుసారాను ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం దాడులు నిర్వహించిన అధికారులు నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. గచ్చిబౌలి నానక్ రామ్ గూడలో నాటుసారా అమ్మకాలపై పక్కా సమాచారం అందుకున్న అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.కిషన్ సింగ్,అతని భార్య రేఖ భాయ్ లను అరెస్ట్ చేశారు. ధూల్ పేట్ కి చెందిన రాధికా బాయ్, శంకర్ లు నానక్ దూల్ పేట లో నాటుసారా తయారు చేసి కిషన్ సింగ్,అతని భార్య రేఖ భాయ్ లకు విక్రయించారు.వీరు నానక్ రామ్ గుడాలో లీటర్ నాటుసారా రూ. 4 వందలకు అమ్ముతున్నట్లు తెలిపారు.వీరిని ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. నిందితుల దగ్గర నుంచి పది లీటర్ల నాటు సారా, స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరోగ్యంతో పాటు మనసూ ముఖ్యమే

**- అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం - డా. చరణ్ తేజ కొగంటి, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ - కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే... మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమైనది. మనిషి జీవన మనగడ మొత్తం మానసిక స్థితి మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో... అంతకంటే ఎక్కువ ప్రాధాన్యత మనసకు ఇవ్వాల్సి ఉంటుంది.

అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఆక్టోబర్ 10వ తేదీన నిర్వహిస్తారు. ఈ సంవత్సరం "సేవలందుబాటు విపత్తులు మరియు అత్యవసరాల్లో మానసిక ఆరోగ్యం" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఈ కాలంలో యుద్ధాలు, వాతావరణ విపత్తులు, రాజకీయ, సామాజిక అశాంతి పెరుగుతున్న నేపథ్యంలో, ఈ థీమ్ మనకు ఒక హెచ్చరికగా మరియు హెచ్చరికగా పనిచేస్తుంది.

విపత్తులు సంభవించినప్పుడు యుద్ధం, వరదలు, మహమ్మారి లేదా రాజకీయ కలతలు అయినా మనం ప్రధానంగా జరిగిన నష్టాన్ని మాత్రమే గమనిస్తాం. కానీ దీనికి అంతర్లీనంగా ఒక మౌనమైన బాధా గాథ ఉంటుంది. నిద్రలేమి, ఆందోళన, పానిక్ అటాక్స్, డిప్రెషన్, పిటిఎస్ డి, ఆక్యూట్ స్ట్రెస్ డిసార్డర్, చెడు కలలు, గత సంఘటనల జ్ఞాపకాలు, మరియు సర్వైవర్ గిల్ట్ వంటి మానసిక ప్రభావాలు వ్యక్తులలో నెలకొంటాయి.మానసిక ఆరోగ్యం అనేది విపత్తుల సమయంలో కనిపించని బాధితుడిగా మిగులుతుంది. హాస్పిటల్స్ మరియు సహాయక వ్యవస్థలు భౌతిక అవసరాలపై దృష్టి పెడతాయి. ఆహారం, మందులు, ఆశ్రయం. కానీ మానసిక గాయాలు కనిపించకుండానే మిగిలిపోతాయి. ఇప్పటికే మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి చికిత్స అందకపోవడం వలన పరిస్థితి మరింత క్షీణించుతుంది.జాతీయ మానసిక ఆరోగ్య సర్వే ప్రకారం, ప్రతి 7 మందిలో ఒకరికి మానసిక సహాయం అవసరం, కానీ చికిత్స అందించే వ్యవస్థలో అంతరాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఈ అంతరం మరింత పెరుగుతుంది. సేవలు నిలిచిపోతాయి, మౌలిక సదుపాయాలు ధ్వంసమవుతున్నాయి, మరియు మానసిక సమస్యలపై కలిగిన ఇబ్బందుల వల్ల బాధితులు బయటపడలేరు.నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న రాజకీయ సామాజిక ఉద్రిక్తత నేపథ్యంలో, మానసిక ఆందోళన గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది. వార్తా ప్రసారాలలో ఎప్పుడూ హింస, నిర్వాసనం, భవిష్యత్తు భయాలతో నిండి ఉండటం వలన మేము యుద్ధ ప్రాంతాల దగ్గర లేకపోయినా ఆ భయం మన మీద ప్రభావం చూపుతోంది..కాబట్టి, మానసిక ఆరోగ్య సేవలు సంఘాధారిత కార్యక్రమాలు, హెల్ప్‌లైన్లు, లేదా సైకాలజికల్ ఫస్ట్ ఎయిడ్ ఇవన్నీ ఎంచుకునే అంశాలు కావు. ఇవి అత్యవసర అవసరాలు, ముఖ్యంగా విపత్తుల సమయంలో.

ఇది సాధించడానికి నాలుగు కీలక మార్గాలు:లి

1.మొదటి స్పందకులకు సైకాలజికల్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం.

2.అత్యవసర పరిస్థితుల్లో మానసిక వ్యాధులకు మందుల నిరంతరతను నిర్ధారించడం.

3.దూరప్రాంతాలు నిర్వాసితుల వరకు చేరేలా టెలి-మెంటల్ హెల్త్ సేవలను విస్తరించడం.

4.విపత్తు నిర్వహణ బృందాల్లో మానసిక ఆరోగ్య నిపుణులను చేర్చడం.

## జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తున్నాం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ ( సి ఆర్ ఐ ఐ ) జాతీయ అధ్యక్షుడు రిటైర్డ్ ఐపీఎస్ డాక్టర్ బాబురావు అన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తున్నామని పలువురు వక్తలు ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు.గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేషనల్ జస్టిస్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ విజిఆర్ నారగోని, సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం నేత మెర్సీ మార్గరేట్ తదితరులు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడికి పాల్పడ్డ మతోన్మాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గవాయ్ పై బూటుతో దాడికి పాల్పడ్డ తీరు దారుణమని తీవ్రంగా ఖండించారు.ఇది మతోన్మాదుల ముఠా చేయించిన దాడియేనని విమర్శించారు.వెంటనే నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కోర్టు హాల్ లోనే బూటుతో దాడికి పాల్పడటం న్యాయవాది వృత్తికే అవమానకరమని విమర్శించారు.దీని వెనుక ఎవరి కుట్ర దాగి ఉందో కేంద్రం వెంటనే విచారణ చేపట్టి బయట పెట్టాలని వారు డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ సంస్థలు ముస్లిం, క్రిస్టియన్లపై దాడులు చేయిస్తున్నాయని, కులం, మతం పేర్లతో ఓట్లను దండుకోవడం కోసం రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు.ప్రజాస్వామ్య దేశం అని చెప్పుకునే ఈ దేశంలో ఒక న్యాయమూర్తిపై దాడి జరగడం అత్యంత దారుణమన్నారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, రాజ్యాధికార పార్టీ, కర్పూరి ఫౌండేషన్ నాయకులు సూర్యనారాయణ, కె.శ్రీధర్, బిషప్ సంజయ్ ఆనం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో వృద్ధులకు సమగ్ర ఆరోగ్య సేవలు

**- వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐసీఓపీఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా.. - ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల కంటి సంరక్షణ విభాగం హెడ్ డాక్టర్ అవినాష్ పతేంగే**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :వృద్ధులకు సమగ్ర ఆరోగ్య సెవలు అందిస్తున్నామని ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల కంటి సంరక్షణ విభాగం హెడ్ డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ ఫ్రేమ్‌వర్క్‌ను కంటి సంరక్షణలో అమర్చడం ద్వారా వృద్ధుల సంపూర్ణ ఆరోగ్యాన్ని పరిగణించే విధానాన్ని తీసుకురాగలిగామని పేర్కొన్నారు. మా పాల్ ప్రివెన్షన్ కేంద్రాలు వృద్ధాప్యాన్ని ఎలా అనుసరించాలి అనే దానిపై తిరిగి నిర్వచించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వృద్ధుల ఆరోగ్య సంరక్షణలో నాయకత్వం వహిస్తూ.. కల్లం అంజి రెడ్డి క్యాంపస్ (హైదరాబాదు)తో పాటు జీఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్ (విశాఖపట్నం), మిథు తుల్సి చన్‌రాయి క్యాంపస్ (భువనేశ్వర్) కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ (విజయవాడ), రాజశేఖర రెడ్డి క్యాంపస్ (కడప) వృద్ధుల కంటి సంరక్షణ కోసం సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ ఫ్రేమ్‌వర్క్‌ను సమగ్రంగా అనుసరిస్తున్నామన్నారు. ఈ ఫ్రేమ్‌వర్క్ యునైటెడ్ నేషన్స్ హెల్తీ ఏజింగ్ డికేడ్లో భాగంగా అభివృద్ధి చేయబడిందన్నారు.

## పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలపై పోరాడితే అసహనంతో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా అరెస్టులు చేస్తూ బీఆర్ఎస్ గొంతు నొక్కాలన్ని ప్రయత్నిస్తోందని కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా విమర్శించారు. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం లో భాగంగా కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ను కెపిహెచ్బి పోలీసులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తే హక్కును అణగదొక్కే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాతూరి గోపీ, రాజేష్ రాయ్, దినేష్ నాయుడులను కూడా అరెస్ట్ చేసి, కె పిహెచ్బీ పోలీస్ స్టేషన్కు తరలించారు.

## మద్యం షాపుల లైసెన్సుకు దరఖాస్తు చేసుకోండి

**దరఖాస్తులకు ఆఖరు తేది 18గా గుర్తుంచుకోండి :నారాయణగూడ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కల్పన**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మద్యం దుకాణాల లైసెన్సుకు ఈనెల 18 వరకు మాత్రమే గడువు ఉన్నందున, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని నారాయణగూడ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కల్పన కోరారు. ఈ సందర్భంగా ఆమె స్టేషన్లో మాట్లాడుతూ.. తెలంగాణలోని 2620 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపులకు మద్య నిషేధ మరియు ఎక్సైజ్ శాఖ , తెలంగాణ నోటిఫికేషన్ జారీ చేసినట్టుగా తెలిపారు. దీనిలో భాగంగా నారాయణగూడ పరిధిలోని 11 మద్యం దుకాణదారులు సైతం నూతన లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. ఇప్పటివరకు తమ స్టేషన్ పరిధిలో 84 దరఖాస్తులు వచ్చినట్లుగా వెల్లడించారు. 21 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు ఉన్న వారు ఎవరైనా దరఖాస్తు రుసుముగా రూ. 3 లక్షలు చెల్లించాలని సూచించారు. లైసెన్సు కాలం 1 / 12 / 2025 నుంచి 30/ 11/ 2027 వరకు అనగా రెండు ఏండ్ల కాలం ఉంటుందని చెప్పారు. దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 18 వరకు మాత్రమే ఉన్నందున ఆసక్తి కలిగిన మద్యం వ్యాపారులు త్వరపడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు సంబంధిత డి పి ఈ ఓ కార్యాలయాలు మరియు కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో స్వీకరించబడతాయని తెలిపారు. పూర్తి వివరాల కోసం https://tgbcl. telangana. gov.in/ts/ index.php/site/login ను సంప్రదించాలని ఆమె స్పష్టం చేశారు.

## క్రాంప్టన్‌కు రూ.52 కోట్లు విలువైన తొలి సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్

ఖైరతాబాద్ మేజర్ : దేశంలోని ప్రముఖ వినియోగదారుల ఎలక్ట్రికల్ కంపెనీలలో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (క్రాంప్టన్) తెలంగాణ మార్కెట్లో తన మొదటి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్ను రూ.52 కోట్లతో సాధించింది. దీంతో దేశంలో వేగంగా విస్తరిస్తున్న రూ.20,000%-%25,000 కోట్ల సోలార్ రూఫ్‌టాప్ మార్కెట్లో క్రాంప్టన్ తన పట్టు సాధించేందుకు అడుగుపెట్టింది. క్రాంప్టన్ ఈ ఆర్డర్‌తో పాటు తన స్థిరమైన ఇంధన పరిష్కారాల వ్యూహంను బలోపేతం చేస్తూ, పునరుత్పాదక ఇంధన రంగంలో విశ్వసనీయ సంస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రాంప్టన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఒ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ, "పునరుత్పాదక ఇంధన రంగం, ముఖ్యంగా సోలార్ రూఫ్‌టాప్‌లు, భారత ఇంధన వ్యవస్థలో భారీ మార్పులకు దారి తీస్తున్నాయి. ఈ రంగంలో మా ప్రవేశం స్థిరత్వం పట్ల మా నిబద్ధతను చూపిస్తుంది," అన్నారు. అయన కొనసాగిస్తూ, "మా మొదటి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్‌ను పొందడం ఈ విభాగానికి కీలకమైన మైలురాయి. ఇది క్రాంప్టన్ సామర్థ్యాలకు గుర్తింపు లభించినట్లు, భవిష్యత్తులో వేగవంతమైన వృద్ధికి వేదికగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.క్రాంప్టన్ యొక్క సోలార్ రూఫ్‌టాప్ ప్రవేశం దాని మొత్తం అడ్రసబుల్ మార్కెట్ ను రూ.75,000 1 లక్ష కోట్ల నుండి రూ.2 లక్షల కోట్లకు విస్తరించే దిశగా ఉందని సంస్థ వెల్లడించింది. కంపెనీ సోలార్ పంపులు, రూఫ్‌టాప్‌లు వంటి విభాగాల్లో భారీ అవకాశాలను వినియోగించుకోవాలని యోచిస్తోంది.

## తెలంగాణ గోసంసద్ రాష్ట్ర ప్రభారీగా నరేంద్ర కుమార్ చతుర్వేది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వైదిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేంద్ర కుమార్ చతుర్వేది తెలంగాణ రాష్ట్ర గోసం సద్ రాష్ట్ర ప్రబారిగా నియామకం జరిగింది. జగద్గురు స్వామి శ్రీ 1008 అవి ముక్తేశ్వరానంద సరస్వతి మహారాజుచే నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వైదిక ఫౌండేషన్ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ చతుర్వేది మాట్లాడుతూ.. తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు గో పార్లమెంటు సభ్యులు నియమించబడతారని అన్నారు. ప్రతి గో ఎంపి తన అసెంబ్లీ నియోజకవర్గాలకు గో ఎమ్మెల్యేలను నియమించిగా,ఆయన తన పరిధిలో ఒక రామ గోశాలను ఏర్పాటు చేయాలని కోరారు. తాలూకా, పంచాయతీ స్థాయిలలో సైతం నియామకాలు చేస్తామని అన్నారు. తమ సంస్థ ప్రధాన లక్ష్యం పంచ మహాభూత సిద్ధాంతం ఆధారంగా సనాతన భారత పునర్జీవనం చేయడంగా తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గో ఎంపీలను ప్రకటించారు. హైదరాబాద్ కు యోగిదాస్ జి, మల్కాజిగిరి చెంగల సూర్య ప్రకాష్ రాజు, వరంగల్ లక్ష్మణ్ రెడ్డి, సికింద్రాబాద్ జ్యోతి వైష్ణవి దేవి లను నియమించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పౌండేషన్ ఉపాధ్యక్షులు మమతా చతుర్వేది, జాయింట్ సెక్రెటరీ శివరాం ప్రసాద్ జి, ట్రెజరర్ వినయ్ శర్మ, సభ్యులు గోకర్ణ చతుర్వేది, సుమన్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఛార్జీలు తగ్గించే వరకూ ఆందోళనలను ఉధృతం చేస్తాం

▶▶ ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి ▶▶ బస్సు ఛార్జీల పెంపును నిరసిస్తూ ▶▶ మల్కాజిగిరిలో బీఆర్ఎస్ నేతల ధర్నా

▶▶ "ఛలో బస్ భవన్" నిరసన కార్యక్రమానికి భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజలకు పెను భారంగా మారిన ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంపును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని, లేని పక్షంలో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలను ఉధృతం చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించా రు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు

గురువారం తలపెట్టిన 'చలో బస్ భవన్' నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఇక్కడి నుండి ఆర్టీసీ బస్సులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలతో కలిసి బస్ భవన్ కార్యక్రమా నికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాల్సిన ఆర్టీసీని లాభాపేక్ష సంస్థగా మార్చి, సామాన్యుడి మీద భారం మోపే విధంగా టికెట్ ధరల పెంపు కొనసాగుతోందని విమర్శించారు. 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ప్రజలకు గుదిబండగా మారిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసానిచ్చారు.సామాన్య మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారిన ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంపును తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరు శురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, ఖలీల్, జి కె హను మంతురావు, మేకల రాముయాదవ్, అమీ నుద్దీన్, మహ్మద్ ఉస్మాన్,వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మండలి చిన్నయాదవ్, హేమంత్ పటేల్, ఉపేందర్, నర్సింగ్, మధుసూదన్ రెడ్డి, డోలి రమేష్, తులసి సురేష్ తో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జిల్లాలో ఈనెల 12వ తేదినుంచి 15వ తేదివరకు పల్స్ పోలియో కార్యక్రమం-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃనిండు ప్రాణానికి రెండు చుక్కలు అని పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌నుంచి పోలియో నిర్వహణ కార్యక్రమంపై జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం భారతదేశాన్ని పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి 1995లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా గుర్తించడం జరిగిందని,అయినప్పటికి పొరుగు దేశాలైన పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్‌బంగ్లాదేశ్‌లలో ఇంకా పోలియో కేసులు నమోదు అవుతున్నందున భారతదేశంలో పోలియో కేసులు నమోదు కాకుండా పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో ఈనెల 12వ తేదినుంచి 15వ తేదివరకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను జిల్లాలో 2,843 కేంద్రాల్లో పోలియో 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమంలో 5,17,238 మంది పిల్లలకు పోలియో చుక్కలు అందించనున్నట్లు, నగరంలో 9,36,016 ఇండ్లలోనున్న 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు కవర్ చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌లో 164 హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని, అపార్టుమెంట్లు, గృహాల్ల ఉండే చిన్నారుల తల్లిదండ్రులు తమ పరిధిలో ఉన్నటువంటి పల్స్ పోలియో కేంద్రాల్లో తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, వాలంటీర్లు,పారా మెడికల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి, డి.ఎం.ఓ. డా. రాములు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రజాసేవలో నవయుగ ఆసుపత్రి కీలకపాత్ర పోషిస్తుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్‌లో నవయుగ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ ఆసుపత్రి పారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. గాయత్రీనగర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఆనందదాయకమని ఆయన అన్నారు. కార్పొరేటర్ సబిహాబేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, ఇటువంటి ఆసుపత్రులు ఏర్పాటు చేయడం డివిజన్ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, గాయత్రీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, జాహిద్ షరీఫ్ బాబా, కాశీనాథ్ చారి, సంజీవ్‌రెడ్డి, చాంద్, రామ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, రాము యాదవ్, కళ్యాణ్‌నాయక్, విష్ణు, జితేందర్, బ్రహ్మ, విజయ్‌గౌడ్, శేషారావు, మధుసూదనాచారి, మాధవచారి, యోగిరాజు, ఆసుపత్రి సిబ్బంది, భారీగా ప్రజలు పాల్గొన్నారు.



ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లిహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్

# బస్సు భవన్‌కి వెళ్లిన ఎమ్మెల్యే





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సుల చార్జీల పెంపును తగ్గించాలని బస్ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి బస్సు భవన్ కి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వానిదేవి తో కలిసి వెళ్లారు. మార్గం మధ్యలో పోలీసులు అరెస్టు చేసి అంబర్పేట్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేయగా వారు బస్వామ్ దగ్గరకు తరలి వెళ్లారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీకి గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి గ్రామస్తులు వినతి



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామస్తులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని.త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్ ,యాదగిరి గౌడ్, అనిల్, నరసింహ, శ్రీరామ్ రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, జితేందర్, రాజేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ హైదరాబాద్‌లో ఇమర్సివ్ స్టోర్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మాడ్యులర్ మరియు ఎర్గోనామిక్ ఆఫీస్ ఫర్నిచర్‌లో ప్రముఖ సంస్థ ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ తన ఆధునిక స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ స్టోర్‌ను హైదరాబాద్ రీజినల్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ప్రారంభించింది బంజారాహిల్స్, రోడ్ నం.1, వంశీరామ్ జ్యోతి ప్రైమ్ బిల్డింగ్‌లోని ఏఎఫ్‌సీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన ఈ స్టోర్‌ను "తరతరాల అనుభవ కేంద్రం"గా రూపొందించారు. ఇది కార్పొరేట్ సంస్థలు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు మరియు క్లయింట్లు ఏఎఫ్‌సీ యొక్క పూర్తి శ్రేణి మాడ్యులర్ ఫర్నిచర్, ప్రయోగశాలల్లో పరీక్షించిన ఎర్గోనామిక్ కుర్చీలు, సహకార ఫర్నిచర్ మరియు వినూత్న వర్క్‌స్పేస్ సొల్యూషన్‌లను రియల్ టైమ్ సెటప్‌లలో ప్రత్యక్షంగా అనుభవించేలా రూపొందించబడింది. హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది 2025 మొదటి త్రైమాసికంలో లీజింగ్ కార్యకలాపాలు 111 శాతం పెరిగాయి. ప్రస్తుతం నగరంలోని ఆఫీస్ స్టాక్ 123 మిలియన్ చదరపు అడుగులు దాటింది, ఇది భారతదేశం మొత్తం ఆఫీస్ మార్కెట్‌లో 12 శాతం వాటా కలిగి ఉంది. ఈ వృద్ధికి ఐటీ, బీఎఫ్‌ఎస్ఐ మరియు ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ రంగాలు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఏఎఫ్‌సీ కొత్త స్టోర్ వ్యాపారాలకు నిపుణుల మార్గదర్శకత్వంతో ప్రత్యేకంగా రూపొందించిన సొల్యూషన్‌లు అందించి, సమర్థవంతమైన మరియు ప్రేరణాత్మక వర్క్‌స్పేస్‌ల రూపకల్పనకు తోడ్పడుతుంది. ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు మానోజ్ తోమర్‌లి మాట్లాడుతూ," హైదరాబాద్ దేశంలో అత్యంత చురుకైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆఫీస్ మార్కెట్‌లలో ఒకటిగా అవతరించింది. 2005లో 200 మిలియన్ చదరపు అడుగులలోపు ఉన్న ఆఫీస్ సరఫరా, 2025 నాటికి దాదాపు ఒక బిలియన్ చదరపు అడుగులకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రారంభం సమయోచితమైనదిగా మరియు వ్యూహాత్మకమైనదిగా భావిస్తున్నాము. ఈ షోరూమ్ ద్వారా మా ఉత్పత్తుల నాణ్యత, నూతనత మరియు ఆలోచనాత్మకతను కస్టమర్లు ప్రత్యక్షంగా అనుభవించగలరు. మా లక్ష్యం సంస్థల్లో సృజనాత్మకతను, ఉత్పాదకతను మరియు ఉద్యోగుల శ్రేయస్సును పెంచే విధంగా వర్క్‌స్పేస్‌లను పునర్నిర్మించేందుకు ప్రేరణ ఇవ్వడం," అని అన్నారు. హైదరాబాద్ స్టోర్ ప్రారంభం ద్వారా ఏఎఫ్‌సీ దక్షిణ భారత మార్కెట్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడమే కాకుండా, ఆధునిక, అనుకూలమైన మరియు ప్రజాకేంద్రీకృత వర్క్‌స్పేస్ సొల్యూషన్‌లకు ప్రాధాన్య భాగస్వామిగా నిలవనుంది.

# ఈటి బ్రాండ్ ఎక్విటీ చెన్నైలో 'బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్ 2025'ను నిర్వహిస్తోంది

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ది ఎకనామిక్ టైమ్స్ బ్రాండ్ ఎక్విటీ ఆధ్వర్యంలో బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్ 2025 డిసెంబర్ 5న చెన్నైలో జరగనుంది. ఇది ఈ ప్రముఖ మార్కెటింగ్ కాన్‌క్లేవ్ యొక్క తొలి ప్రాంతీయ ఎడిషన్ కావడం విశేషం. ఈ సమ్మిట్‌లో దేశంలోని అగ్రశ్రేణి చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్లు, మీడియా ప్లానర్లు, బ్రాండ్ నిపుణులు పాల్గొని, దేశవ్యాప్తంగా ప్రకటన ఖర్చులో దాదాపు మూడో వంతు (50,000 కోట్లు) దోహదం చేస్తున్న దక్షిణ భారత మార్కెట్‌పై లోతైన చర్చలు జరపనున్నారు. ఈటి వాణిజ్య విభాగ అధిపతి అమిత్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశ మార్కెటింగ్ శైలి ప్రత్యేకమైనది. మీడియా ప్లానింగ్, కొనుగోలు విధానాలు, వినియోగదారుల ప్రవర్తన ఇతర ప్రాంతాల కంటే భిన్నంగా ఉంటాయి. ఈ సమ్మిట్ ద్వారా ఆ అంశాలపై సవివర చర్చలు జరగనున్నాయి," అన్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం టీవీ ఛానల్స్ కలిపి దేశ టీవీ ప్రకటన ఖర్చులో 30% వాటా కలిగి ఉన్నాయి. తెలుగు, తమిళ మార్కెట్లు ఏటా 9 శాతం నుండి12 శాతం వృద్ధి సాధిస్తున్నాయి. కనెక్టెడ్ టీవీ వినియోగం వేగంగా పెరుగుతున్న దక్షిణ భారతదేశం, సీటీవీ మోనిటైజేషన్‌లో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. ప్రాంతీయ కంటెంట్ బూమ్ ఈ మార్పుకు తోడ్పడుతోంది 2024లో ఉత్పత్తి చేసిన మొత్తం ఓ టి టి కంటెంట్‌లో 48 శాతం ప్రాంతీయ భాషల్లోనే ఉంది. పుష్ప, బాహుబలి, రార్ వంటి దక్షిణ సినిమాల అంతర్జాతీయ విజయాలు ఈ ప్రభావాన్ని మరింత బలపరిచాయి. సాంస్కృతిక వేడుకలు ఓణం, పొంగల్, ఉగాది, కన్నడ రాజ్యోత్సవం ప్రకటనల పెరుగుదికి ప్రధాన కేంద్రాలుగా మారాయి. దీనితోపాటు ఎఫ్ ఎం సి జి , ఆటోమొబైల్, రియల్ ఎస్టేట్, టెలికాం రంగాలు ఇప్పుడు ప్రాంతీయ మీడియాపై దృష్టి పెంచుతున్నాయి. ఆర్థికంగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలు దేశ ఐటీ, స్టార్టప్ రంగాలకు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్ ఎం ఈ డిజిటల్ అడ్వర్టైజర్లలో 25 శాతం దక్షిణ భారతదేశం నుంచే ఉన్నారు. ప్రింట్ మీడియా జాతీయ స్థాయిలో తగ్గుతుండగా, తమిళం, కన్నడ పత్రికలు మాత్రం స్థిరంగా ఎదుగుతున్నాయి. బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్ 2025 లో సీ టీవీ రిటైల్ మీడియా, ప్రాంతీయ కంటెంట్ వ్యూహాలు, వినియోగదారుల ప్రవర్తనపై కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు జరగనున్నాయి.




# హయత్ హైదరాబాదు గచ్చిబౌలిలో 4 నోట్ లైవ్ కిచెన్స్ థియేటర్' ఘనంగా ప్రారంభం




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హయత్ హైదరాబాదు గచ్చిబౌలిలో కొత్తగా 4 నోట్' లైవ్ కిచెన్స్ థియేటర్ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రత్యేక రెస్టారెంట్‌లో వంటగదులను థియేటర్‌లా రూపొందించి, ఆతిథులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ వంటకాలను ప్రత్యక్షంగా తయారవుతుండగా ఆస్వాదించే అవకాశం కల్పించారు. 4 నోట్ 'లో ఒకే స్థలంలో నాలుగు ప్రత్యేక వంటశైలులైన నార్త్ ఇండియన్, ఓరియెంటల్, తెలుగు రుచులు, మరియు యూరోపియన్ లైవ్ కిచెన్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి వంటకం ఆతిథుల సమక్షంలో తయారవుతుండటంతో రుచుల అనుభవం మరింత ఉత్సాహభరితంగా, థియేటర్ అనుభూతిని కలిగించేలా ఉంటుంది. ఈ రెస్టారెంట్‌లో ఇంటరాక్టివ్ డైనింగ్, క్యూరేటెడ్ మెనూలు, ఆకర్షణీయమైన వాతావరణం వంటి అంశాలు కలసి ప్రతి భోజనాన్ని మరపురాని అనుభవంగా మలుస్తాయి. కుటుంబాలు, స్నేహితులు, కార్పొరేట్ గ్రూపులు ప్రతి ఒక్కరికి సరిపోయే ఆత్మీయ వాతావరణం ఇక్కడ లభిస్తుంది. హయత్ హైదరాబాదు గచ్చిబౌలి ఫుడ్ బివరేజ్ డైరెక్టర్ పియుష్ శర్మ మాట్లాడుతూ 4 నోట్ కేవలం రెస్టారెంట్ కాదు. ఇది లైవ్ కిచెన్స్, ఆత్మీయ వాతావరణం, మరియు క్యూరేటెడ్ రుచుల సమ్మేళనం. ఇక్కడ ప్రతి ఆతిథి రుచులతో పాటు థియేటర్ అనుభవాన్ని కూడా ఆస్వాదిస్తారు. ప్రపంచవ్యాప్తంగా మరియు హైదరాబాద్ నగర ఆతిథులను ఈ ప్రత్యేక అనుభవాన్ని ఆస్వాదించడానికి మేము ఆహ్వానిస్తున్నాం," అని తెలిపారు. 4 నోట్ లైవ్ కిచెన్స్ థియేటర్' కొత్త రుచులను, నూతన వంటక అనుభవాలను అన్వేషించే ఫుడ్ లవర్స్‌కు మరచిపోలేని గమ్యంగా నిలవనుంది.

# మద్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

**- పరిశ్రమకు చెల్లించాల్సిన బకాయిల రూ.3,151 కోట్లు, అందులో రూ.2,300 కోట్లు ఏడాదికి పైగా పెండింగ్‌లో**

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణలో మద్యం సరఫరాదారులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్‌డబ్ల్యుఏఐ), బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ), కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహోలిక్ బెవరేజ్ కంపెనీస్ (సీఐఏబీసీ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. రూ.3,151 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రిటైల్ లైసెన్స్ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఈ బకాయిలు చెల్లించేందుకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది నుంచి రూ.2,300 కోట్లకు పైగా బకాయిలు చెల్లించకపోవడంతో అనేక కంపెనీలు ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాయన్నారు. ఈ ప్రభావం సరఫరా వ్యవస్థపై పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకపోతే మద్యం సరఫరా కొనసాగించడం కష్టమవుతుందన్నారు. ఇది రాష్ట్ర ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ నెల చివర్లో జరగనున్న రిటైల్ లైసెన్స్ పునరుద్ధరణ టెండర్ ప్రక్రియ ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.3,000 కోట్లకు పైగా ఆదాయం లభించనుందన్నారు. ఆ మొత్తాన్ని బకాయిలు తీర్చేందుకు వినియోగించాలని కోరారు. రాష్ట్రానికి అత్యధిక ఆదాయం అందించే ఈ రంగం ఆర్థికంగా నిలబడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఏడాదికి పైగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రాధాన్యతతో వెంటనే చెల్లించాలన్నారు. అప్పుడు మాత్రమే పరిశ్రమ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగించగలదని సూచించారు. 2025 డిసెంబర్‌లో కొత్త రిటైల్ లైసెన్సులు అమల్లోకి వచ్చిన తర్వాత, పండుగ సమయంలో అమ్మకాలు సుమారు 1.5 రెట్లు పెరగవచ్చని అంచనా ఉందన్నారు. అయితే, పాత బకాయిల సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, పరిశ్రమ సరఫరాను కొనసాగించడం కష్టమవుతుందన్నారు. దీని ప్రభావం సరఫరాదారులపై, వినియోగదారులపై మాత్రమే కాకుండా, ప్రభుత్వానికి కూడా ఆదాయపరంగా నష్టం జరుగుతుందన్నారు. పండుగ సీజన్ డిమాండ్ తీరాలంటే, సరఫరాదారుల వద్ద తగిన ఆర్థిక వనరులు ఉండాలని పేర్కొన్నారు.

# వచ్చే నెల23న బాలల సాంస్కృతికోత్సవం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 23 న హైదరాబాదులో బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చు. వివిధ రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న బాల మేధావులు తమ అనుభవాలు పంచుకుని తోటి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తారు. వివిధ అంశాలపై పోటీలు రెండు రకాలుగా జరుగుతాయి.

విద్యార్థులు తమ ప్రాంతాల నుంచే రాసి పోటికి పంపవచ్చు. రెండు పేజీలకు మించకుండా కథ, 20 పంక్తులకు మించకుండా వచన కవిత, ఐదు పద్యాలకు మించకుండా పద్య కవిత పోటీకి రచనలు, చిత్రలేఖనం పోటీకి తమకిష్టమైన చిత్రాలు గీసి పంపవచ్చు తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు, ఆబిడ్స్, హైదరాబాద్.1 చిరునామాకు ఈ నెల 31 లోగా పంపాలి.

ఉత్సవం రోజున కూడా అప్పటికప్పుడు పోటీలుంటాయి. ముఖ్యంగా మేకప్ లేకుండా ఏకపాత్రాభినయ పోటీ, దేశభక్తి, లలిత గీతాలాపన పోటీ,వ్యాసరచన, వక్తృత్వం, పుస్తక సమీక్ష పోటీ లు ఉంటాయి. విజేతలకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారు. మధ్యాహ్నం నైతిక విలువలు, కాలాన్ని సద్వినియోగపరచుకోవడం, విద్యార్థులు-ఉపాధ్యాయులు- సమాజం,నా కొత్త పుస్తకం పుస్తకాలు ప్రచురించిన విద్యార్థులు అనుభవాలు మొదలైన అంశాల్లో సదస్సులు జరుగుతాయి. సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొన గోరే ఆరు నుంచి పదవ తరగతి లోపు చదువుతున్న బాల బాలికలు 9 6 0 3 7 2 7 2 3 4 వాట్సాప్ నెంబర్ కు తమ పేరు,తరగతి,పాఠశాల, ఊరి పేరు ఇతర వివరాలను పంపాలి. పోటీల్లో పాల్గొనక పోయినా ప్రతినిధులుగా పాల్గొనేవారు, పోటీల్లో పాల్గొనేవారు ఈనెల 31 వ తేదీలోగా వేరువేరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య ఒక ప్రకటనలో కోరారు.

# సందడి ..!!

ఫ్యూచర్ టీచర్ అకాడమీ వార్షిక నాట్యోత్సవంలో వ్యవస్థాపకులు రేవతి ప్రసాద్ తో పాటు పాల్గొన్న అతిధులు మరియు అకాడమీ బాలలు ముషీరాబాద్ మేజర్ న్యూస్



# గ్లోబల్ ఎక్సలెన్స్ డేలో బంగారు పతకం గ్లెండేల్ అకాడమీ విద్యార్థుల ప్రతిభకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



మాదాపూర్ మేజర్ న్యూస్ : సింగపూర్‌లో జరిగిన గ్లోబల్ ఎక్సలెన్స్ డే 2025లో బంగారు పతకం గెలుచుకున్న గ్లెండేల్ అకాడమీ, సన్‌సిటీ విద్యార్థుల బృందాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సన్మానించి అభినందించారు. "గ్రీన్ గ్లెన్ గార్డియన్స్" పేరుతో పాల్గొన్న ఈ బృందం ఆరాధ్య దుద్దిల్ల శ్రీపాదరావు, నిగమా పెన్మెట్సా, సయ్యద్ అలిజా జైమా, రాహిని సమ్హిత వర్మ దంతులూరి, జేడెన్ డి రొజారియో ప్రపంచవ్యాప్తంగా 11 పాఠశాలల నుండి వచ్చిన 200 మందికి పైగా విద్యార్థులతో పోటీ పడి విజేతలుగా నిలిచారు. "ది గుడ్ ఫుడ్ మూవ్‌మెంట్" అనే ప్రాజెక్టుతో "కైజెన్ నిరంతర అభివృద్ధి" అనే అంశంపై తమ ఆవిష్కరణాత్మక ఆలోచనలు ప్రదర్శించిన విద్యార్థులు, సేంద్రియ వ్యవసాయం మరియు స్థిరమైన జీవన విధానాల ప్రాముఖ్యతను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "తమ సృజనాత్మక ఆలోచనలతో, స్థిరమైన అభివృద్ధి పట్ల కట్టుబాటుతో తెలంగాణను ప్రపంచ వేదికపై నిలబెట్టిన ఈ విద్యార్థులు గర్వకారణం," అన్నారు. గ్లెండేల్ ఇంటర్నేషనల్ స్కూల్స్ డైరెక్టర్ మిను సలూజా మాట్లాడుతూ "ఇది గ్లెండేల్ కుటుంబానికి గర్వకారణమైన క్షణం. బాధ్యతగల గ్లోబల్ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో మా విద్యాసంస్థ కృషి ఫలితమిది," అని తెలిపారు. విజేత విద్యార్థి నిగమా పెన్మెట్సా మాట్లాడుతూ "ఈ గుర్తింపు మాకు పచ్చని భవిష్యత్తు కోసం మరింత కృషి చేయాలనే ప్రేరణనిస్తుంది. మా ప్రాజెక్టు మరిన్ని యువతను పర్యావరణ పరిరక్షణ వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాం," అన్నారు. గ్లెండేల్ అకాడమీ విద్యార్థుల్లో సృజనాత్మకత, బాధ్యతాయుత పౌరసత్వం, మరియు ప్రపంచ అవగాహనను పెంపొందించడంలో కట్టుబడి ఉంది. గ్లోబల్ ఎక్సలెన్స్ డే 2025లో సాధించిన ఈ విజయం ఆ దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచింది.